తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
1 ఏప్రిల్ 2024
పేజీలు : 08
Follow :



# రైతుల గోస పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ చక్కర్లా?

- రైతులకు మనోధైర్యం నింపిన మాజీ సిఎం కేసీఆర్
- దరావత్ తండాలో ఎండిన పంటలను పరిశీలించిన మాజీ సీఎం కేసీఆర్
- కొడుకు పెళ్ళి చేయలేకపోతున్నానని విలపించిన అంగోత్ సత్తెమ్మ
- ఐదు లక్షల సాయం ప్రకటించిన కేసీఆర్
- కేసీఆర్ బస్సును తనిఖీ చేసిన అధికారులు



పాలకుర్తి, మార్చి 31 (జనం సాక్షి) : కేసీఆర్ పొలంబాట పట్టాడు. అధికారం కోల్పోయాక ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్ మొదటి సారి జనంలోకి వచ్చారు. నీటి ఎద్దడితో యాసంగి పంటలు ఎండిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో రైతులను పరామర్శించే కార్యక్రమం చేపట్టారు. మొదటి విడతగా ఆదివారం జనగామ, జిల్లా దేవరుప్పుల మండలం రహదారి పక్కనే ఉన్న ధరావత్ తండాలో ఎండిన పంటలను పరిశీలించారు. రైతులతో మాట్లాడారు. పంట ఎందుకు ఎండింది..? సాగు నీరు అందడం లేదా..? గత యాసంగి పంటలకు ఏ విధంగా సాగు నీరు అందింది. ఇప్పుడెందుకు అందడం లేదు.. అన్ని విషయాలు రైతులను అడిగి తెలుసుకున్నారు. పంటలు ఎండడంతో చాలా ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు ధైర్యంగా ఉండాలని పోరాడి మన నీళ్లను మనం సాధించుకుందామని 24 గంటల కరెంటును సాధించుకుందామని.. రైతు రుణమాఫీని, రైతు బంధు పోరాడి సాధించుకుందామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో లక్షలాది ఎకరాల్లో పంటలు ఎండి రైతన్న కన్నీళ్లు పెడుతుంటే.. ఏమాత్రం స్పందించకుండా సీఎం రేవంత్ రెడ్డి ఢిల్లీ చుట్టూ చక్కర్లు కొడుతున్నారని కేసీఆర్ విమర్శించారు. ఇదీ కర్కశ ప్రభుత్వం రైతుల కష్టాలు కనీసం చీమ కుట్టినట్టయినా కావడం లేదు. దుర్మార్గపు సీఎం రేవంత్ రెడ్డి రైతుల గోసను పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ రాజకీయాల పేరుతో చక్కర్లు కొడుతున్నారని విమర్శించారు.

**రైతు కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం**

పొలం ఎండిపోయింది, కుమారుడి పెళ్లి పెట్టుకున్నాం. నాలుగు బోర్లు వేసినా చుక్క నీరు రాక నాలుగు ఎకరాల పంట ఎందుకు పనికి రాకుండా పోయిందని అంగోతు సత్తెమ్మ రైతు కేసీఆర్ ముందు కన్నీటి పర్యంతమయింది. బోర్లు వేసి నీళ్లు రాక పంటలు ఎండిపోయి దాదాపు మిగతా 2లో..

## ఈస్టర్ వేడుకల్లో పాల్గొన్న మంత్రి కొండ సురేఖ



వరంగల్ ఈస్ట్, మార్చి 31 (జనం సాక్షి) : వరంగల్ తూర్పు నియోజకవర్గం 28వ డివిజన్ లోని రామన్నపేట చర్చిలో నిర్వహించిన ఈస్టర్ వేడుకల్లో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు శ్రీమతి కొండా సురేఖ పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న అనంతరం భోజన వితరణ కార్యక్రమంలో భాగంగా పలువురికి స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా పాస్టర్లు క్రైస్తవుల పవిత్ర మత గ్రంథమైన బైబిల్ ను మంత్రికి బహూకరించారు..



## అపూర్వ సమ్మేళనం

- 40 ఏళ్ల తర్వాత కలుసుకున్న పూర్వ విద్యార్థులు
- ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

పాలకుర్తి మార్చి 31 (జనం సాక్షి) మండలంలోని గూడూరు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం అపూర్వంగా జరిగింది. ఈరవెన్ను మాజీ సర్పంచ్ కొమురోజు సోమన్న ఆధ్వర్యంలో ఆదివారం 1984-85 పదవ తరగతి బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం గూడూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో అప్పటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మమ్మెంటూ లను అందజేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ 40 ఏళ్ల తర్వాత ఒకే వేదికపై కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి ఏడాది పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించుకుని పాఠశాల అభివృద్ధికి పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బచ్చు శ్రీనివాసులు, ఎనగందుల భూపాల్ రెడ్డి, పసునూరి నాగేశ్వర్, బెల్లి కుమార్, వెంకటేశ్వర్లు, లక్ష్మారెడ్డి, వెంకట్ రెడ్డి, రోజా, రమణి, శారద, మంజుల తదితరులు పాల్గొన్నారు.

# తీహార్ జైల్లో కవితను పరామర్శిస్తే మంచిది

- కెసిఆర్ చేపట్టింది రైతులను మోసం చేసే యాత్ర
- ఫామ్ హౌస్ కు పరిమితమైన కేసీఆర్ కు రైతులు గుర్తుకు రావడం హాస్యాస్పదం
- కెసిఆర్ కుటుంబం జైలుకు వెళ్లక తప్పదు
- ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డి



పాలకుర్తి మార్చి 31 (జనం సాక్షి) కెసిఆర్ రైతు భరోసా యాత్ర కాదు, లిక్కర్ కేసులో కోట్లాది రూపాయలు స్వాహా చేసి తీహార్ జైల్లో ఊచలు లెక్కిస్తున్న కవితను కెసిఆర్ పరామర్శిస్తే బాగుంటుందని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు హితవు పలికారు. ఆదివారం మండల కేంద్రంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ పంటలు ఎండిపోతున్నాయనే సాకుతో రైతులను మరో మారు మోసం చేసేందుకు కేసిఆర్ రైతు పరామర్శ యాత్ర చేపట్టడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారం కోల్పోయిన వెంటనే రైతులు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. లిక్కర్ కేసుతో పాటు ఫోన్ టాపింగ్ శ్రీనిధి నిధుల కేసుల్లో కేసీఆర్ కుటుంబం జైలుకు వెళ్లక తప్పదని జోష్యం చెప్పారు. కమిషన్ల కోసమే కాళేశ్వరం ప్రాజెక్టును కేసీఆర్, పాలకుర్తి, చెన్నూర్ రిజర్వాయర్లను ఎర్రబెల్లి దయాకర్ రావులు కక్కుతి పడ్డారు తప్ప పూర్తి చేయలేదని విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు చేసిన పాపాలను మేము కడిగేస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో తవ్విన కాలువలు మరమ్మత్తులు చేయకుండా పదేళ్లపాటు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ కమిషన్ల కోసం మరమ్మతులు చేయకుండా వదిలేశారని, ఆ కాలువలను హనుమాండ్ల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరమ్మతులు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ అసమర్థతే రైతులకు శాపంగా మారిందన్నారు. దేవరుప్పుల మండలం ధరావత్ తండాలో 15 గుంటల పొలం ఎండిపోతే భూతద్దంలో పెట్టి చూస్తున్నారని, 15 గుంటల పొలమును కెసిఆర్ తో పాటు మాజీ మంత్రులందరూ ఒకే చోట సందర్శించి పరిశీలించడం వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం అన్నారు. ధారావత్ తండాను టూరిజం హబ్గా కెసిఆర్ కుటుంబ సందర్శనకు తీర్చి దిద్దుతామని ఎద్దేవా చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయామ్ లో చేసిన స్కాముల వల్ల జైలుకు వెళ్లే ముందు ప్రజలను ముందస్తుగానే కలిసేందుకు పరామర్శ పేరుతో వస్తున్నారని ఆరోపించారు. పదేళ్లలో పంటలు ఎండిపోవడం కేసీఆర్ కు కనిపించలేదా అని ప్రశ్నించారు. పార్లమెంట్ ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థికి లక్ష మెజారిటీ వచ్చే విధంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాలుగు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనతో చేపడుతన్న అభివృద్ధి సంక్షేమ పథకాలను బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోవుచున్నారని తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని జీరో చేయడమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి తొర్రూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ జాటోతు హమ్యా నాయక్, కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి మండల ఇన్చార్జి హనుమాండ్ల తిరుపతిరెడ్డి, దేవరుప్పుల, పెదవంగర, కొడకండ్ల మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్ల శ్రీరాములు ముద్దసాని సురేష్ ధరావత్ సురేష్ నాయక్, సీనియర్ నాయకులు కేతిరెడ్డి నిరంజన్ రెడ్డి, జాటోత్ నెహ్రూ నాయక్, మాజీ ఎంపీపీలు గద్దం యాకసోమయ్య, కారుబోతుల శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల గోస పట్టించుకోకుండా ఢిల్లీ చుట్టూ చక్కర్లా?

నాలుగైదు లక్షల అప్పు అయిందని ఆమె విలపించారు. పెళ్ళి చేయడానికి ఇపుడు డబ్బులు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది.దీంతో స్పందించిన కేసీఆర్ సత్తెమ్మ కుమారుని వివాహ ఖర్చు నిమిత్తం ఐదు లక్షల రూపాయలు అందిస్తామని అక్కడికక్కడే ప్రకటించారు. కెసిఆర్ వెంట జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, మాజీ మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, సత్యవతి రాథోడ్, శ్రీనివాస్ గౌడ్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్సీ లు తక్కెలపల్లి రవీందర్ రావు , బసవరాజు సారయ్య, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి, గండ్ర రమణారెడ్డి, రెడ్యానాయక్, సిరికొండ మధుసూదనా చారి, మాజీ ఎంపీ సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, గాంధీ నాయక్, దేవరుప్పుల ఎంపిపి బసవ సావిత్రి మల్లేశం, జెడ్పిటిసి పళ్ళ భార్గవి శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ కార్యదర్శి చింత రవి, నాయకులు వంగ అర్జున్, కొల్లూరు సోమయ్య, మేకల సంపత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### కేసీఆర్ బస్సును తనిఖీ చేసిన అధికారులు

కేసీఆర్ పొలంబాట కార్యక్రమంలో భాగంగా ప్రయాణిస్తున్న బస్సును అధికారులు తనిఖీ చేశారు. సూర్యాపేట జిల్లా ఈదుల పర్రె తండా చెక్ పోస్ట్ వద్ద వాహనాన్ని ఆపి తనిఖీ నిర్వహించారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున అన్ని వాహనాలను తనిఖీ చేసినట్టే మాజీ సీఎం కేసీఆర్ వాహనాన్ని కూడా తనిఖీ చేశామని అధికారులు చెప్పారు.ఇందులో ప్రత్యేకత ఏమి లేదన్నారు.

## టోల్ ప్లాజా కార్మికులందరినీ ఎన్‌హెచ్ఏ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



నేరడిగొండ, మార్చి 31 (జనంసాక్షి) : టోల్ ప్లాజా ల్లో పనిచేస్తున్న కార్మికులందరిని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మొల్ల కిరణ్ డిమాండ్ చేశారు.ఆదివారం రోజున మండలంలోని రోల్ మామడ టోల్ ప్లాజా కాంప్లెక్స్ లో టోల్ ప్లాజా యూనియన్ జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి మొల్ల కిరణ్ మాట్లాడుతూ టోల్ ప్లాజాల్లో పనిచేస్తున్న సిబ్బందిని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా ఉద్యోగులుగా గుర్తించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఏప్రిల్ 8 న నిర్వహించనున్న టోల్ ప్లాజా యూనియన్ మహాసభలను జయప్రదం చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు దర్శనాల మల్లేష్ టోల్ ప్లాజా యూనియన్ అధ్యక్షులు నక్క లక్ష్మణ్ నాయకులు పవార్ జితేందర్ గోవన్ సింగ్ ఎస్ కె అహ్మద్ చంద్రశేఖర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవం



వరంగల్ ఈస్ట్, మార్చి 31 (జనం సాక్షి) : వరంగల్ నగరంలోని శంభునిపేటలోని గణేష్ నగర్ లో శ్రీ అభయాంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు జరుగుతున్నాయి ఈ క్రమంలో ఆదివారం ఉదయం గ్రామోత్సవం యాగశాల ప్రవేశం పంచసూక్త హవనములు మన్యుసూక్త హోమం స్థాపిత దేవత హోమము కుంకుమ పూజలు పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహించారు సాయంత్రం ఫల పుష్ప ధాన్యాధివాసాలు నిత్య పూర్ణాహుతి తీర్థ ప్రసాద గోష్టి కార్యక్రమం నిర్వహించారు.

## ప్రభుత్వ కళాశాలల్లోనే నాణ్యమైన విద్య

- టీజీసిజిటిఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి



ఏటూరునాగారం, మార్చి 31(జనంసాక్షి) : ప్రభుత్వ కళాశాలల్లోనే విద్యార్థుల సర్వతోముఖాభివృద్దికి ఉపయోగపడే నాణ్యమైన విద్య లభిస్తుందని తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కె సురేందర్ రెడ్డి అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారంలో ప్రిన్సిపల్ డాక్టర్ జె చిన్నా అధ్యక్షతన జరిగిన రాష్ట్రవ్యాప్త అడ్మిషన్ క్యాంపెనింగ్ ప్రోగ్రాం ప్రారంభోత్సవ సమావేశంలో పాల్గొన్న సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరునాగారం పరిధిలో ఉన్న ఇంటర్మీడియట్ పూర్తి చేసిన విద్యార్థులను నేరుగా కలిసి వారిని ఏటూరునాగారం ప్రభుత్వ కళాశాలోనే చేరాల్సిందిగా కోరారు. పలు ప్రాంతాల్లో ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలను వివరించే పోస్టర్లను అధ్యాపకులు, పూర్వ విద్యార్థులు అతికించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గవర్నమెంట్ కాలేజ్ గెజిటెడ్ టీచర్స్ అసోసియేషన్ హన్మకొండ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ వెంకన్న, డాక్టర్ రవి కుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షుడు రమేష్, ములుగు జిల్లా కార్యదర్శి డాక్టర్ రవీందర్, కాకతీయ విశ్వవిద్యాలయం కోఆర్డినేటర్ డాక్టర్ రామకృష్ణారెడ్డి, మరియు ఏటూరునాగారం కళాశాల అధ్యాపకులు రమేష్ కుమార్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## 8 లీటర్ల గుడుంబా పట్టివేత

దంతాలపల్లి మార్చి 31(జనం సాక్షి) : మండలంలోని బాల్య తండా గ్రామా శివారు కొత్త తండా కి చెందిన బానోతు వీరన్న అనే వ్యక్తి వద్ద ఆదివారం 8 లీటర్ల గుడుంబా ను స్వాధీనం చేసుకుని అతనిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కరుణాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ నాటు సార కుటుంబాలు అమ్మిన, రవాణా చేసిన చట్టరీత్యా నేరమని , అలాంటి వారిపై కేసు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై తెలిపారు.

## పాస్టర్స్ జోసెఫ్ ప్రకాష్ సురేష్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలు



మహదేవపూర్ మార్చి 31 (జనం సాక్షి) : బెగులూర్, రాపల్లి కోట గ్రామంలోని ఏసు ప్రార్థనా మందిరంలో ఆదివారం రోజున పాస్టర్ జోసెఫ్ ప్రకాష్ సురేష్ ఆధ్వర్యంలో ఈస్టర్ వేడుకలను రన్ ఫర్ జీసస్ ప్రోగ్రాముని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్స్ జోసెఫ్ ప్రకాష్ సురేష్ మాట్లాడుతూ క్రీస్తు సిలువలో పలికిన ఏడు అమూల్యమైన మాటలను భక్తులకు వివరించారు. ఏసుక్రీస్తు ప్రభువు సమస్త మానవాళి కొరకు సిలువలో మరణించి సమాధి చేయబడి మరణమును గెలిపించి తిరిగి లేచాడని వివరిస్తూ సందేశం అందించారు. అనంతరం రన్ ఫర్ జీసస్ కార్యక్రమం జయహో జయహో యేసు లేచెను జయహో రన్ ఫర్ జీసస్ శాంతి ర్యాలీ నిర్వహించినట్టు పాస్టర్ జోసెఫ్ తెలిపారు.

## ప్రమాదకరంగా ఉన్న చెట్ల తొలగింపు



దంతాలపల్లి మార్చి 31(జనం సాక్షి) : మండలంలోని వాల్య తండా శివారు లో మూలమలుపు ప్రాంతాలను గుర్తించి రోడ్డుకి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న చెట్లను జెసిబి సహాయంతో ఆదివారం ఎస్సై కరుణాకర్ జెసిబి సహాయంతో తొలగించడం జరిగింది. తరచూ ప్రమాదాలు జరిగే చోట చెట్లను పూర్తిగా తొలగించారు. . మరమ్మత్తు పనులను చేపట్టి ప్రమాదాల నివారణకు కృషి చేసినారు.

## సింగపురం ఇందిరకు ఎమ్మెల్యే స్థాయిలో అవకాశం కల్పించాలి



స్టేషన్ ఘన్పూర్ , మార్చి 31 , (జనం సాక్షి ) : కాంగ్రెస్ అధిష్టానం వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా ఎవరికి టికెట్ ఇచ్చినా అధిష్ఠానంఆదేశాలకు కట్టుబడి పనిచేస్తామని, కానీ కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్ప లా కాపాడుకుంటున్న టీపీసీసీ రాష్ట్రప్రధాన కార్యదర్శి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సింగపురం ఇందిర కు మంచి పదవి ఇచ్చి ఎమ్మెల్యే స్థాయిలో అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షు డు లింగాల జగదీశ్ చందర్ రెడ్డి అదిస్ఠానాన్నికోరారు. డివిజన్ కేంద్రంలోని ఈ ఆర్ ఎల్ గార్డెన్లో నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి అధ్యక్షత వహించగా ఈకార్యక్రమానికి హాజరైన లింగాల జగదీశ్ చందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గత పది సంవత్సరాల నుండి ఇందిరా నాయకత్వంలో పనిచేస్తున్నామని అన్నారు.

## తిలక్ గ్రౌండ్ వాకర్స్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ



బెల్లంపల్లి, మార్చి 31, (జనంసాక్షి) : బెల్లంపల్లి పట్టణంలోని తిలక్ గ్రౌండ్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం కూలీలకు, పేదలకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. బెల్లంపల్లి మార్కెట్ చౌరస్తా వద్ద 300 మంది పైగా భవన నిర్మాణ కార్మికులకు కూలీలకు, నిరుపేదలకు ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో పాల్గొన్న వాకర్స్ అసోసియేషన్ నాయకులు రత్నం రాజన్న, రంగ రామన్న, గెల్లి జయరాం యాదవ్, ముత్తె వెంకట్ రాజాం, గరిగే రాజ్ కుమార్, కనకయ్య గౌడ్, నాగుల లింగయ్య, భోగి శ్రీనివాస్, సత్యనారాయణ, తిరుపతి, సుకుమార్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్లకు మిల్స్ కాలనీ పిఎస్ లో కౌన్సిలింగ్



**వరంగల్ ఈస్ట్ , మార్చి 31 (జనం సాక్షి)** వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్లో ఆదివారం రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చారు మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ మల్లయ్య రౌడీ షీటర్స్ లను పిలిచి ఎలాంటి చట్ట విరుద్ధమైన పను లు చేయ వద్దని మరియు ప్రజలను భయ భ్రాంతులకు గురి చేయవద్దని కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది . బుద్ధిగా ఉండాలని అన్నారు ఎలాంటి చట్ట విరుద్ధమైన కార్యక్రమాలు చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఇన్స్పెక్టర్ వివరించారు. అంతేకాకుండా రౌడీషీటర్ల పై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.

## జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆశీర్వదించిన దుద్దీళ్ళ శీను బాబు



**మహదేవపూర్ మార్చి 31 (జనం సాక్షి)** కాటారం మం డలం గంగారం గ్రామానికి చెం దిన ఉపాధ్యాయుడు ముల ుకల్ల తిరుపతిరెడ్డికుమారుడు చార్విన్ రాము మొదటి జన్మ దిన వేడు కలో ఐటీ శాఖ మంత్రి దుద్దీల్ల శ్రీధర్ బాబు. సహోదరుడుశ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ యువ నేత దుద్దీళ్ల శ్రీనుబాబు పాల్గొని చిన్నారు డిని ఆశీర్వదించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటారం మం డల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి .ఎంపీపీ పంతకాని సమ్మయ్య. వైస్ ఎంపీపీ చీర్లతిరుమల తిరుపతి రెడ్డి. మహదేవపూర్ సింగిల్ విండో చైర్మన్ చల్లా తిరుపతిరెడ్డి. కాటారం ఎంపీటీసీ జాడిమహేశ్వరి. గంగారం సర్పంచ్ తేప్పల దేవేందర్ రెడ్డి. నాయకులు గద్దె సమ్మిరెడ్డి.తేప్పల ప్రభాకర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

## రౌండ్ టేబుల్ సమావేశానికి ఉద్యమ కారులు




**మల్హర్, మార్చి31(జనంసాక్షి)** టియూఎఫ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీని వాస్ ఆధ్వర్యంలో నేడు హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వ హి ంచనున్న తెలంగాణ పునర్నిర్మాణం పై నిర్వహిస్తున్న రౌండ్ టేబుల్ సమా వేశానికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా నుంచి టియూఎఫ్ ఫోరం జయ శంకర్ జిల్లా అధ్యక్షులు యాదండ్ల గట్టయ్య జిల్లా ఉపా ధ్యక్షులు బోయిని రాజన్న యాదవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్ కు తరలివెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కారుల ఫోరం,జయశంకర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు గడ్డం సమ్మక్క, మల్హర్‌రావు మండల అధ్యక్షులు ముడితనపెల్లి ప్రభాకర్, మండల మహిళా అధ్యక్షురాలు బండారి యశోద, మండల ఉపాధ్యక్షులు సభాపత్ నాగరాజు, మల్హర్ రావు మండల సీనియర్ ఉద్యమకారులు బడితెల వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ పరీక్షలో ఉత్తమ ప్రతిభ



**నల్లబెల్లి మార్చ్ 31 (జనం సాక్షి):** మండలంలోని కాకతీయ బ్రిలియంట్ స్టార్ విద్యార్థిని గుండెకారి వైష్ణవి నవోదయ పరీక్ష లో ఉత్తమ ప్రతిభను కనబరిచి సీటు సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ కమలాకర్ రావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో అభినందన సభను ఏ ర్పాటుచేసి వారు మాట్లాడారు. విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాన్ని సాధించవచ్చునని తెలిపారు. ఉత్తమ ప్రతిభను కనబరిచిన విద్యార్థినిని ఉపాధ్యాయులు అభి నందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు పొనుగోటి రామారావు, గాదె రాజిరెడ్డి, ప్రిన్సిపల్ గాదె రణధీర్ రెడ్డి, ఎండి అంకుష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రార్థవ దేహానికి నివాళులర్పించిన దుద్దీళ్ల శ్రీనుబాబు



**మహదేవపూర్ మార్చి 31(జనం సాక్షి ).**కా టారం మండలంలోని విల్లాసాగర్ గ్రామా నికి చెందిన పెద్ద పెల్లి సమ్మక్క అనారో గ్యంతో మృతిచెందగా వారి ప్రార్థిహ దేహా నికి పూలమా లవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలి యజేసిన దుద్దీల్ల శీను బాబు. ఆయనవెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేలూరు ప్రభాకర్ రెడ్డి. ఎంపీపీ పంతగాని సమ్మయ్య. మాజీ ఎంపీపీ రాజనర్సయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

# డ్రైనేజీ నిర్మాణ పనుల్లో నాణ్యత కరువు

### పట్టించుకోని అధికారులు ఆందోళనలో ప్రజలు



**మల్హర్, మార్చి 31(జనంసాక్షి)**మండలంలోని వళ్లెంకుంట గ్రా మంలోని బిసి కాలనిలో మెట్టు రాజయ్య ఇంటి నుంచి గాన వేన చిన రాజయ్య ఇంటి వరకు దాదాపు 120 మీటర్ల మేర రూ .1.60 లక్షల గ్రామపంచాయితీ నిధులతో డ్రైనేజీ నిర్మాణ పను లు చేపట్టారు.పనులు చేపట్టిన గుత్తేదారు నాణ్యత ప్రమా ణాలు పాటించకుండా ఇష్టారాజ్యంగా అస్తవ్యస్తంగా చేపట్టిన ట్లుగా స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. పనుల్లో నాణ్యమైన సిమెంట్, కంకర,ఇసుక ఇంజనీరింగ్ ప్లాన్ ప్రకారం వాడాల్సి నంతగా వాడకుండా తూతుమంత్రంగా పనులు చేపట్టడం జరిగిందని వాపోతున్నారు. డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన నుంచి వాటర్ క్యూరి ంగ్ సకాలంలో చేపట్టకపోవడంతో డ్రైనేజీ ఆదిలోనే హంసపాదు అన్నట్లుగా పగుళ్లు తెలుతున్నట్లుగా స్థాని క ప్రజలు మండిఎ డుతున్నారు.డ్రైనేజీ అడుగు భాగంలో కంకరతో ఫిక్సింగ్ చేయకుండా సిమెంట్,ఇసుక అదికూడా నామమాత్రంగా వేసినట్లుగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.పనులపై పర్యవేక్షణ చేయా ల్సిన పంచాయతీ ఇంజ నీరింగ్ అధికారులు ఆటువైపు కన్నెత్తి చూడలేదు. కారణం గుత్తేదారు ఇచ్చే అమ్యామ్యాలకు తలొగ్గడమేని తెలు స్తోంది. పది కాలాలపాటు అగాల్సిన డ్రైనేజీ మూణ్నాళ్ల ముచ్చటగా మారే ప్రమాదం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.డ్రైనేజీ నిర్మా ణంలో భాగంగా నగునూరి రాజారాం అనే ఇంటి యజమాని డ్రైనేజీపై ప్రహరీ గోడ పెట్టిన గ్రామ ప్రత్యేక అధికారి,పంచాయతీ సిబ్బంది పట్టించుకోకపోవడం గమనార్హం.ఇప్పటికైనా ఉన్నతాధి కారు లు పర్యవేక్షణ చేసి డ్రైనేజీ నిర్మాణ పనులు పరిశీలించాలని స్థానికులు కోరుతున్నారు.

## డాక్టర్ అశోక్ పరికిపండ్లకు అవయవ దాతలసంఘం ఆత్మీయ సన్మానం




**వరంగల్ ఈస్ట్, మార్చి 31 (జనం సాక్షి)** కరోనా కష్టకాలంలో ప్రముఖ హోమియోపతి వైద్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ అసా ధారణ ధైర్యంతో తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాలు, 178 రోజుల పాటు తన బైక్ పై ప్రజా చైతన్య యాత్ర చేస్తూ సుమారు 18,60 0కిలోమీటర్లు ప్రయాణం చేసి 2860 చోట్ల ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి తన స్వహస్తాలతో కరోనా వ్యాధిపై పనిచేసే రెసిస్టెన్స్ పవర్ ని పెంచే బూస్టార్ డోసు గా పనిచేస్తున్న అర్సనికల్బం అనే మందును ఉచితంగా సుమారు 8 లక్షల మందికి పంపిణీ చేసిన సందర్భాన్ని పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోని బ్లిండ్ విన్ సంస్థ వారు బెంగళూరు ఎయిర్ పోర్ట్ ఎదురుగా గల తాజ్ హోటల్లో ఇండియా ఎక్సెన్సీ జాతీయ అవార్డు ను ఇటీవల అంద జేసిన సందర్భాన్ని పురస్కరించుకొని ఎస్ ఆర్ ఆర్ తోట లో తెలం గాణ నేత్ర శరీర అవయవ దాతలు సంఘం ఆధ్వర్యంలో సీనియర్ వైద్యులు డాక్టర్ ఆడేపు రాజేంద్రప్రసాద్ అధ్యక్షతన డాక్టర్ అశోక్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ నేత్ర శరీర అవయవ దాతలు సంఘం ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొం డ్రెడ్డి మల్లారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ డాక్టర్ అశో క్ హోమియోపతి వైద్యునిగా, సైకాలజిస్ట్ గా, సామాజికవేత్తగా, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ మెంబర్గా, శరీర అవయవదాతల సంఘం రాష్ట్ర నాయ కులుగా, గాంధీ రీసెర్చ్ ఫౌండేషన్ రాష్ట్ర కన్వీనర్గా, ఆత్మహత్య నిఎ ారణ కమిటీ చైర్మన్గా వివిధ రంగాలలో అందిస్తున్న విశిష్ట సేవ లను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అవయవదాతలు సంఘం ఉమ్మడి జిల్లా హనుమకొండ వరంగల్ జిల్లాల నాయకులు డి రాజ మౌళి కేదారి పద్మలత బండ సాయి రెడ్డి,సీనియర్ జర్నలిస్టు చింతకి ంది కృష్ణమూర్తి,దోర్నాల వెంకటేష్ లతో లాషులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల టెట్ సందేహాలను నివృత్తి చేయాలి



**దంతాలపల్లి మార్చి 31(జనం సాక్షి)**ఉపాధ్యాయులకు టెట్ పై ఉన్న సందేహాలను ప్రభుత్వం వెంటనే నివృత్తి చేయాలని టీఎస్ ఈటిఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు కొండ యాకయ్య, కొమ్మనబోయిన వంశీకృష్ణ ఆదివారం అన్నారు. మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర విద్య శాఖ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్-2024 నోటిఫికేషన్ ఈ మధ్యకాలంలో విడుదల చేసింది. గతంలో విడుదల చేసిన నోటిఫికేషన్లలో 23 ఆగస్టు 2010 ముందు సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు పెట్టు అర్హత మినహించబడిందని పేర్కొన్నారు కానీ ప్రస్తుతం నోటిఫికేషన్ నందు ఆ నిబంధన తొలగించారు కానీ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులు ఎవరు వ్రాయాలని గాని, ఏ పేపరు రాయా లని గాని పేర్కొనలేదు ఇది ఉపాధ్యాయులలో తీవ్రమైన గంద రగోళానికి దారితీస్తుందన్నారు.ప్రస్తుత టెట్ నోటిఫికేషన్ నందు ఇంటర్, డీఎడ్ అర్హత ఉన్న వారు మాత్రమే పెట్టు పేపర్ -1 రాయడానికి అర్హులుగా పేర్కొన్నారు కానీ 2010కి పూర్వం ఇంటర్/ డీఎడ్, డిగ్రీ, బి.ఎడ్ అర్హతలు కలిగిన వారు కూడా ఎస్జిటి ఉపాధ్యా యులుగా నియామకమైనారు. పిఎస్ హెచ్ఎం ప్రమోషన్ కు టెట్టు పేపర్ 1 తప్పనిసరి చేస్తే వారందరూ ప్రమోషన్ అవకాశాన్ని శాశ్వతంగా కోల్పోతారు కనుక ఒకే లెవెల్ లో పదోన్నతి పొందుతున్న ఉపాధ్యాయులకు టెట్ మినహాయింపు చేయాలని కోరుతునా ్నమన్నా రు.స్కూల్ అసిస్టెంట్లు అప్పర్ ప్రైమరీ/ సెకండరీ లేవల్ కోసమే నియామకమైన వారు ఆర్ టి ఈ ఆక్ట్ (1-8) తరగతులకు మాత్రమే వర్తిస్తుంది సెకండరీ /హై స్కూల్( 9, 10) లేవలకు టేట్టు నిబంధన వర్తించదు కనుక యూపీ, హైస్కూల్లో పనిచేస్తున్న స్కూల్ అసిస్టెంట్లు హై స్కూలు జిహెచ్ఎం పదోన్నతి కోసంటెట్-2 పాస్ కావలసిన అవసరం లేదు కనుక పై విషయం పై స్పష్టత ఇవ్వాలని కోరురారు.హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు, ఎన్ సి టి ఈ నిబంధన ప్రకారం ప్రైమరీ (1 ,5) లెవెల్ SGT నుండి అప్పర్ ప్రైమరీ( 1, 8) లెవెల్ స్కూల్ అసిస్టెంట్ పదోన్నతి పొంద వలసిన ఉపాధ్యాయులకు మాత్రమే టెట్ పేపర్-2పాస్ కావాలని నిబంధన వర్తిస్తుంది కనుక ఆ విషయాన్ని స్పష్టం చేయాలని కోరుతున్నా మనారు.23 ఆగస్టు 2010కి ముందు నియామకమైన ఉపాధ్యా యులు టెట్ అర్హత నుండి మిన యించబడినారని గత పది సంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వమే చెప్పింది ఇంకా టెట్ వ్రాయడానికి గరిష్ట వైయపరిమితి 44 సంవత్సరాలుగా నిర్ణయించబడింది ఆ కారణాల చేత ఇప్పటివరకు పలువురు ఉపాధ్యాయులు టెట్ వ్రాయవలనే ఆలోచన చేయలేదు ప్రమోషన్ కోసం ఎదురుచూస్తున్న పలువురు ఉపాధ్యాయులు 45 సంవత్సరాల పైబడి రిటైర్మెంట్ దగ్గరలో ఉన్నారన్నారు. దీర్ఘకాలంగా ఒకే సబ్జెక్టు బోధనకు పరిమితమైన ఉపాధ్యాయులు సాధారణ టెట్ కోసం నిర్ణయించిన అన్ని సబ్జెక్టుల సిలబస్ తో పరీక్ష వ్రాయటం ఈ వయస్సులో ఇబ్బందికరంగా ఉంటుంది కనుక హైకోర్టు మధ్యంతర తప్పనిసరి అయిన సందర్భంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయుల కొరకు తీసుకోవాలి అని ప్రభుత్వాన్ని కోరారు.23 ఆగస్టు 2010 ముందు నియామకమైన ఉపాధ్యాయులకు ప్రమోషన్ కొరకు టెట్ అవసరం లేదని ఇటీవల అలహాబాద్ హైకోర్టు తీర్పు వెలువడినందున ఆ తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో పదోన్నతులు చేపట్టడానికి ఎన్ సి టి ఈ అనుమతి తీసుకోవాలని కోరారు.

# రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పట్టెం కోటి లింగం ఎన్నిక



## ప్రధాన కార్యదర్శి ఆకుల వెంకటేష్

## ఉపాధ్యక్షులుగా బండి కమలాకర్,పల్నాటి రాజు

**రేగొండ,మార్చ్31(జనం సాక్షి)**రేగొండ ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా పట్టెం కోటి లింగం, ప్రధాన కార్యదర్శిగా ఆకుల వెంకటేష్, ఉపాధ్యక్షులుగా బండి కమలాకర,పల్నాటి రాజు ఎన్నికయ్యారు.రేగొండ మండల కేంద్రంలోని ఉమ్మడి మండల కేంద్రానికి చెందిన రిపోర్టర్ల అధ్వర్యం లో ఆదివారం 11 మంది సభ్యులతో కూడిన కమిటీ ఎన్నికలు నిర్వహించగా కోటి లింగం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు.కాగా ప్రధాన కార్యదర్శిగా ఆకుల వెంకటేష్,ను కమిటీ అధ్వర్యంలో 11 మందిని సభ్యులుగా నియమించారు.ఉపాధ్యక్షులుగా బండి కమలాకర,పల్నాటి రాజు,గౌరవ అధ్యక్షులు నామాల రమేష్, కోశాధికారి రహీమ్ పాష,సహాయ కార్యదర్శిగా సుంకరి శ్రీదర్,సంయుక్త కార్యదర్శిగా అంబల రవీందర్,కార్యవర్గ సభ్యులుగా బోయిని రాజు,బత్తుల ఆనంద్ లు ఎన్నికయ్యారు.రేగొండ మండలానికి చెందిన 21 మంది రిపోర్టర్లు ఓటు హక్కు వినియోగించుకొని ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి రెడ్డి,కటకం రాజు,అక్కల రమేష్,బొట్ల ప్రవీణ్,వెంగల రణదీర్,బండి సమ్మయ్య,మంతెన సురేష్,మంతెన్ మధు,గునిగంటి రాకేష్,మార్త రాజు,బండి శ్రీను, బత్తిని వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పలు కుటుంబాలను పరామర్శ యువనేత దుద్దీల్ల శ్రీనుబాబు



**మహదేవపూర్ మార్చి 31 (జనంసాక్షి )**ఇటీవల మృతి చెందిన పలు కుటుంబాలను పరామర్శించిన శ్రీ పాద ట్రస్ట్ చైర్మన్ దుద్దీల్ల శ్రీను బాబు. కాటారం మండలంలో విలాసాగర్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అందే సత్యానా రాయణ భార్య సునీత అనారోగ్యంతో మృతి చెందగా వారి చిత్రపటానికి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదేవిధంగా గంగారం గ్రామంలో జిల్లెల్ల విజయ నిర్మల అదే గ్రామానికి చెందిన హెూలీ హైదర్ ఇటీవల మృతి చెందగా వీరాపూర్ గ్రామానికి చెందిన మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గద్దె చిలకమ్మ భర్త మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి తెలిపారు. ఆయన వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరు ప్రభాకర్ రెడ్డి ఎంపీపీ పంతకాని సమ్మయ్య. ఎంపీటీసీ జాడి మహేశ్వరి. గంగారం సర్పంచ్ తేప్పల దేవేందర్ రెడ్డి నాయకులు చీర్లతిరుపతిరెడ్డి మాజీ సర్పంచ్ బాసని రఘువీర్ తదితరులు ఉన్నారు.

# నర్సంపేట న్యూరో సెంటర్,మరియు న్యూరో లాబ్ ను ప్రారంభించిన యం. ఎల్ ఏ. దొంతిమాధవ రెడ్డి



**నర్సంపేట జనం సాక్షి (మార్చి 31)**వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లో అన్ని సౌకర్యాల తో నెక్కొండ రోడ్ లో నిర్మిత మయిన నర్సంపేట న్యూరో సెంటర్ ను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారం బించారు. ఆయన మాట్లాడుతూఇక్కడ న్యరో సమస్యలతో అనేక మంది ఇబ్బందిపడి దూరం లో ఉన్న వరంగల్,హనుమకొండ కి వెళ్ళే వారని ప్రస్తుతం అనుభవం ఉన్న యువ న్యూరో డి.యం అమృత్ రెడ్డి అందుబాటులో వుంటారని నర్సంపేట డివిజన్ ప్రజలు వీరి సేవలు సద్వినియోగం చేసుకుని న్యూరో సమస్యల నుండి ఉపశమనం పొందాలని అన్నారు.వారి తో పాటు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజా రాం,ప్రధాన కార్యదర్శి జయుడు, డా.మనోజ్ లాల్, డా.మోహన్ రావు, డా.కాసర్ల తిరుపతి రెడ్డి వైద్యులు ఆంధ్రూ రాజేంద్ర ప్రసాద్ రెడ్డి డా.కట్కూరి రామ కృష్ణ రెడ్డి రెడ్డి సంగం రాష్ట్ర అధ్యక్షుడు గోపు జై పాల్ రెడ్డి,కామిడి సతీష్ రెడ్డి ఉపేందర్ రావు,ఎర్ర యాకూబ్ రెడ్డి,కౌన్సిలర్ కీర్తి,కంది గోపాల్ రెడ్డి, ఎర్ర జగన్ మోహన్ రెడ్డి,మాడుగుల పాపి రెడ్డి,నల్ల రాజి రెడ్డి,అమృత్ రెడ్డి తల్లి దండ్రులు వెంకట్ రెడ్డి,పుష్ప లీల,సోదరుడు అచ్యుత్ రెడ్డి,గాయత్రి,రావుల సురేందర్ రెడ్డి,ఎదునోతులశోబా రంగా రెడ్డి, కిషన్ రెడ్డి,జై హింద్ రెడ్డి,కోమండ్ల గోపాల్ రెడ్డి ,చందు పట్ల వెంకట్ రాం రెడ్డి, టెక్నీషియన్ ఓంకార్,రఘు, పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసులు దాడులు

## బారీగా పానకం ధ్వంసం

## గుడుంబా, నల్లబెల్లం స్వాధీనం

## చట్ట వ్యతిరేకులపై కఠిన చర్యలు తీసుకుంటాం

## ఎస్సై గోపి




**డోర్నకల్/కురవి, మార్చి 31 (జనం సాక్షి)** కురవి మండలంలోని నేరడ శివారు కాకులబోడు తండా లోని గుడుంబా స్థావరాలపై కురవి ఎస్సై గోపి తన సిబ్బందితో ఆది వారం దాడులు నిర్వహించారు. బారీగా బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా, నల్లబెల్లంను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సై గోపి మాట్లాడుతూ....చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఉపేక్షించేది లేదని, గుడంబా, నల్లబెల్లం ఇతరత్రా వ్యాపారం చేసేవారు మానుకో వాలని హితవు పలికారు. గ్రామాలలోని ప్రశాంత వాతావరణానికి విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. గ్రామాలలో నూతన వ్యక్తులు సారపెడితే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.

# కేయూ కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని వినతి



**వరంగల్ ఈస్ట్, మార్చి 31 (జనం సాక్షి)** కాకతీయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు,మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి,తెలంగాణ జన సమితి అధ్యక్షులు ఆచార్య ఎం.కోదండరాం లను కలిసి వినతి పత్రం అందించారు. ఆదివారం కేయూ బోధనేతర కాంట్రాక్ట్ ఉద్యోగుల జాక్ ఆద్వర్యంలో హైదరాబాద్ లో వారిని కలిసి వినతి పత్రం అందించినట్లు జాక్ నాయకులు తెలిపారు.కాకతీయ విశ్వవిద్యాలయంలో సుమారు మూడు దశాబ్దాల నుండి చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నామని,కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా రెగ్యులరైజ్ చేయాలని నాయకులు కోరగా సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించే విధంగా కృషి చేస్తామని ,అవసరం అయితే ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేయిస్తామని నరేందర్ రెడ్డి,కోదండరాం హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. వినతి పత్రం అందించిన వారిలో జాక్ నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్,రాయికంటి సురేష్ కుమార్,డాక్టర్ శాగంటి శ్రీనివాస్,నాగుల శివప్రసాద్,సంగాల రాజమౌళి,కొడవటిగంటి దయాకర్,డాక్టర్ ఎ సుదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఈస్టర్ పండుగ వేడుకలు ఘనంగా జరుపుకున్న ధర్మారం క్రైస్తవ సంఘ సభ్యులు



**భీమదేవరపల్లిబీ మార్చి 31(జనం సాక్షి)** భీమ దేవరపల్లి మండ లంధ ర్మారం గ్రామ ంలో ఆది వారం బేతేలు ప్రార్ధన మందిరం సేవకులు బ్రదర్.తాళ్లపెల్లి సుజిత్ పల్లవి వారి ఆధ్వర్యంలో ఘనంగా ఈస్టర్ పండుగ జరుపుకున్నారు. అంతేకాకుండా సంఘ సభ్యులను ఉద్దేశించి ఏసుక్రీస్తు ప్రభువు ఈ లోకంలోని ప్రజలకోసం సిలువనందు మరణించి తిరిగి లేచిన పునరుత్థాన దినం సందర్భంగా దైవజనులు సుజిత్ ఉద్దేశించి మాట్లాడుతూ ఏసుక్రీస్తు ప్రభువు లోకంలో ఉన్న ప్రజల పాపాలను పోగొట్టుటకు మరణించి తిరిగి పునరుత్తానం చెందారు అని తెలుపుతూ క్రైస్తవ సోదరీ సోదరులు లోకములోని అందరికీ మాదిరికరంగా ఉంటూ ఇతరుల పట్ల యేసుక్రీస్తు ప్రేమను పంచాలి అని సంఘం సభ్యులకు బోధించారు.ఈ కార్యక్రమములో.కనుక పురుషోత్తం, చెప్యాల ప్రశాంత్, పార్సన్, దినాకర్, దిలీప్, చెప్యాల ప్రకాష్, సుగుణ, పాలరాణి, చెప్యాల కమల, బోక్క లావణ్య, చెప్యాల విజయ, తదితరులు పాల్గొన్నారు.,

# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం పిఆర్టియు టిఎస్ తోనే సాధ్యం

## పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి



**నల్లబెల్లి మార్చి 31 ( జనం సాక్షి):** ఉపాధ్యాయుల సమస్యల పరి ష్కారం పిఆర్టియు టిఎస్ తోనే సాధ్యమవుతుందని పిఆర్టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పింగిలి శ్రీపాల్ రెడ్డి అన్నారు. నల్లబెల్లి మండ లం లో ఉపాధ్యాయులుగా పని చేస్తున్న కృష్ణమూర్తి, బిక్షపతి ఇటీవల కాలంలో కారు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడగా పీఆర్టీయూ టీఎస్ మండల శాఖ ఆధ్వర్యంలో విరాళాలు సేకరించి రూ. లక్ష 25 వేల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబానికి రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి చేతుల మీదుగా ఆదివారం అందించారు. ఈ సందర్భంగా అతను మాట్లాడుతూ పిఆర్టియు టిఎస్ ఎల్లప్పుడు ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ముందుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టీఎస్ జిల్లా అధ్యక్షుడు రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గఫర్, కరీంనగర్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి రాఘవరెడ్డి, మండల అధ్యక్షుడు నకిరెడ్డి మహేందర్, ప్రధాన కార్యదర్శి ఉడుత తిరుపతిరెడ్డి, సుభాష్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మఒడి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, మార్చి 31, (జనంసాక్షి) :**బెల్లంపల్లి పట్టణంలో ఆదివారం అమ్మఒడి ఎన్జిఒ ఆధ్వ ర్యంలో అన్నదానం నిర్వహించారు. అన్నదాత ప్రాజేక్ట్, టెక్నో డాన్స్ అకాడమీ ఆద్వర్యంలో అన్నదాన కార్యక్రమము విజయవంతంగా చేపట్టారు. బెల్లంపల్లి పట్టణంలో ప్రతి ఆదివారం నిర్విరామంగా కొనసాగించాలనే సదుద్దేశంతో 05/04/2020 రోజున ప్రారంభించబడి దానికి కొనసాగింపుగా నేడు 244వ సారి అన్నదానం చేపట్టారు. నేటి కార్యక్రమం అడిచర్ల రాజమల్లు - కమలమ్మ, నారాయణ జ్ఞాపకర్తం వారి కొడుకులు - కోడళ్ళు అడిచర్ల రాజు - విజయ, రామ్మూర్తి - కళావతి దంపతుల పూర్తి సహకారంతో అన్నదానం చేశారు. బెల్లంపల్లి పట్టణంలో కాంట చౌరస్తా పల్లేటూరి బస్టాండ్ నందు యాచకులకు, నిరుపేదలకు, కూలీ లకు, బాటసారులకు, సుమారు 200 మందికి అన్నదానం చేశారు. అమ్మ ఒడి అన్నదాత ప్రాజేక్ట్ వ్యవస్థాపకులు అజ్మీరా మోహన్ మంచిర్యాల జిల్లా బ్రాంచ్ మేనేజర్, టెక్నో డాన్స్ అకాడమీ గ్రాండ్ మాస్టర్ హనుమాండ్ల మధుకర్ మాట్లాడుతూ అమ్మఒడి అన్నదాత ప్రాజెక్టులో భాగంగా 243వ వారల సందర్భంగా అన్నదాన కార్యక్రమం విజయవంతంగా సాగింది ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం సంతోషాన్నిచ్చిందన్నారు. దాతలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దాతలు అడిచర్ల రాజు - విజయ, రామ్మూర్తి, మధువని, రవి, చిలకాని లక్ష్మి, నారాయణ, అమ్మ ఒడి సభ్యులు కాందరి ప్రభాక ర్, యండి యూసఫ్, పాల్గొన్నారు

# అభ్యర్థులకు భోజన వసతి



**బెల్లంపల్లి, మార్చి 31, (జన ంసాక్షి)** :ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యో గాల కోసం ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగ అభ్యర్థులకు ఆదివారం శాఖ గ్రంథాల యంలో ఉచిత భో జన సౌకర్యం కల్పించారు. బెల్లంపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్ డాక్టర్ తోడే వంశీకృష్ణ జ్ఞాపకర్తం సోదరుడు వెంకట కృష్ణా రెడ్డి, తల్లి పద్మారెడ్డి సహకారంతో ఉద్యోగాల కోసం ప్రిపేర్ అవుతున్న అభ్యర్థులకు ఉచిత భోజన సౌకర్యం కల్పించారు. అమ్మఒడి ఎన్జిఓ ఆధ్వర్యంలో అభ్యర్థులకు అన్నదానం నిర్వహించారు. ఈకార్యక్రమంలో అమ్మఒడి సభ్యులు బ్రాంచ్ మేనేజర్ హనుమండ్ల మధుకర్, సభ్యులు కాందరి ప్రభాకర్, పీక లక్ష్మణ్, మెరుగు రామకృష్ణ యాదవ్, లెంకల శ్రావణ్ కుమార్, బుకలా రంజిత్ కుమార్ పాల్గొన్నారు.

# కిరాణా షాప్ లో గంజాయి స్వాధీనం



**చెన్నూర్, మార్చి, 31 (జనం సాక్షి)**మండలంలోని కృష్ణంపేట గ్రామానికి చెందిన బండం రాజు తన కిరాణా షాపులో ఎండిన గంజాయి అమ్ముతున్నాడు అనే నమ్మదగిన సమాచారం మేరకు ఏసీపి జైపూర్ ఉత్తర్వుల మేరకు కిరాణా షాపు తనిఖీ చేయగా 500 గ్రాముల ఎండిన గంజాయి మరియు స్మోకింగ్ రోలింగ్ కోన్స్ పట్టుకోవడం జరిగిందని చెన్నూర్ పట్టణ ఇన్స్పెక్టర్ తెలిపారు. బండం రాజును విచారించగా అతనితో పాటు అతని స్నేహితులు ఇర్ఫాన్ బిలాల్ కలిసి అమ్ముతున్నారని తెలుపుగా వారిని కూడా అదుపులోనికి తీసుకోగా వారి వద్ద 500 గ్రాముల గంజాయి దొరకడం జరిగిందని వారిని విచారించగా వీ రు గంజాయికి బానిసై తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలి అనే ఉద్దేశంతో మహారాష్ట్రకు చెందిన గుర్తు తెలియని వ్యక్తుల నుండి తెచ్చే అమ్ముతున్నామని తెలపడం జరిగిందని అన్నారు. ఈ మేరకు వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని తెలిపారు.

# ఆశీర్వదించి గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తా

## బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్



**స్టేషన్ ఘన్ పూర్ , మార్చి 31 , ( జనం సాక్షి ) :** ఈ నియోజకవర్గ గడ్డపై తానుపుట్టిన బిడ్డని ప్రజలంద రూ బిజెపి ఎంపీ అభ్యర్థిగా ఆశీర్వదించి గెలిపిస్తే మోడీ నాయకత్వంలో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి చూపిస్తానని బిజెపి వరంగల్ పార్లమెం ట్ అభ్యర్థి ఆరూరి రమేష్ కోరారు. డివిజన్ కేంద్రంలో ని మా గార్డెన్ లో బిజెపి పార్టీ స్టేషన్ఘన్పూర్ నియోజక వర్గ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించా రు. ఈసమావేశానికి బిజెపి జనగామ జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి అధ్యక్షత వహించగా అతిథిగా హాజరైన బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ మాట్లాడుతూ పది సంవత్సరాలు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ,ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి దేశ ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ఎంతగానో అభివృద్ధి చేయడం జరిగిందన్నా రు. గతంలో వేరే పార్టీ నుండి పోటీ చేసి 36 వేల ఓట్లు సాధించడం జరిగిందని, ఆ తర్వాత తెలంగాణ రాష్ట్ర సాధనకోసం తెలంగాణ రాష్ట్ర సమితిలోచేరి రాష్ట్రాన్ని సాధించుకోవడం జరిగిందన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం లో రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ప్రజలకు సేవలు అందించడం జరిగిందన్నారు. మూడవసారి కొన్ని శక్తు లు అడ్డుకోవడంతో ఎమ్మెల్యే టికెట్ ఇవ్వలేదని అన్నా రు. ఏ టికెట్ రాకున్నా సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిజెపి పార్టీలో చేరడం జరిగిందన్నారు. బిజెపి అధిష్టా నం తాను చేసిన సేవలను గుర్తించి వరంగల్ పార్లమెం ట్ అభ్యర్థిగా ఇక చేయడం జరిగిందన్నారు. ఈ నియో జకవర్గంలో ఎమ్మెల్యేగా పనిచేస్తున్న నాయకుడు ఏ ఒక్క దళితున్ని ఎదగనీయ లేదన్నారు. దేశం కోసం, దేశ రక్షణ కోసం మోడీ చేసిన పనులు ప్రపంచ దేశాలు గుర్తించడం జరిగి మెచ్చుకున్నాయన్నారు. అలాంటి మోడీ నాయకత్వాన్ని మరోసారి గెలిపించుకొని మరింత అభివృద్ధి చేసుకోవాలన్నారు. వరంగల్ పార్ల మెంటు అభ్యర్థిగా మోడీ తనకు అవకాశం కల్పించాడని, వరంగల్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా తనకు ఓటు వేసి ఆశీర్వదించి గెలిపించాలని ఏ నియోజకవర్గానికి సేవ చేసే అదృష్టాన్ని కల్పించాలని కోరారు. బిజెపి నాయకు లు, కార్యకర్తలు ఈ 40 రోజులు కష్టపడి పని చేయండి రాబోయే రోజుల్లో కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు ఆరుట్ల దశమంత రెడ్డి, బిజెపి రాష్ట్ర ఉపా ధ్యక్షుడు డాక్టర్ గుండె విజయరామారావు,ధర్మారావు, మురళీధ ర్ గౌడ్, కెవిఎల్ ఎన్ రెడ్డి, బొజ్జపెల్లి సుభాష్, చిలుక విజయ రావు, రాజేశ్వరరావు, కన్నెబోయిన రాజయ్య యాదవ్, వన్నాల శ్రీరాములు, ఇనుగాల యుగేందర్ రెడ్డి, ఐలోని అంజిరెడ్డి, రమణ, గంటే ఉపేందర్, గట్టు కృష్ణ, రడపాక ప్రదీప్, పూండ్రు నవీన్ రెడ్డి, కొలనుపాక శరత్ కుమార్, బూర్ల విష్ణు, రాజు, రమేష్, శ్రీనివాస్ ఇతరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబ సభ్యులకు రూ 2.5 లక్షల విలువ చేసే చెక్కులను

## అందచేసిన జిల్లా ఎస్పీ గౌష్ అలం



**బోథ్ మార్చి31(జనంసాక్షి)**జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లవేళలా అండగా ఉంటు ప్రభుత్వపరంగా వచ్చే లబ్ది త్వరగా అందేలా కృషి చేస్తానని జిల్లా ఎస్పీ గౌష్ అలం పేర్కొన్నారు. ఈనెల మహా శివరాత్రి సందర్భంగా నేరడిగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని కుంటాల జలపాతం నందు విధులలో ఉండగా గుండెపోటుతో స్వర్గస్తులైన టువంటి హెడ్ కానిస్టేబుల్ కే మార్కండేయ కుటుంబ సభ్యులను జిల్లా ఎస్పీ గౌష్ ఆలం ఐపిఎస్ పరామర్శించారు. ఆదివారం గుడిహత్నూర్ మండలం సీత గొంది గ్రామం నందు గల మార్కండేయ స్వగృహం నందు జిల్లా ఎస్పీ మార్కండేయ చిత్రపటానికి పూల మాల అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా 2000 సంవత్సరం కానిస్టేబుల్ బ్యాచ్ కు సంబంధించిన కే మార్కండేయ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయాన్ని అందజేయాలనే సదుద్దేశంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి 2000 మిలీనియం కానిస్టేబుల్ బ్యాచ్ అసోసియేషన్ ద్వారా రెండు లక్షల రూపాయలు చెక్కును,ఆదిలాబాద్ జిల్లా వెల్ఫేర్ అసోసియేషన్ తరపున 50 వేల రూపాయల చెక్కును జిల్లా ఎస్పీ కుటుంబ సభ్యులైన భార్య కె సుజాత కొడుకు కే నిఖీల్ కు అందజేశారు. ప్రభుత్వపరంగా అందించే లబ్ధి త్వరగా చేకూరే విధంగా జిల్లా అసోసియేషన్ అధ్యక్షుడు పెంచాల వెంకటేశ్వర్లు లను ఆదేశించారు. ఎటువంటి క్లిష్ట పరిస్థితుల్లోనైనా జిల్లా పోలీసు వ్యవస్థ అందుబాటులో ఉండి సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు. కుటుంబ సభ్యుల వివరాలను అడిగి తెలుసుకుని కొడుకు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని ఎటువంటి అవసరం ఉన్న జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు సంబంధించిన 2000 బ్యాచ్ కానిస్టేబుల్స్ హెడ్ కానిస్టేబుల్ లు పాల్గొన్నారు.

# సీఐ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ



**మహదేవపూర్ మార్చి 31 (జనం సాక్షి ).**మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అంబటిపల్లి గ్రామంలో కార్డన్ చర్చి నిర్వహించి గ్రామంలో ఇంటింటా క్షుణ్ణంగా తనిఖీచేపట్టినారు. తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో 25 లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకున్నట్లు సిఐ తెలిపా రు. కార్డున్ చర్చిలో భాగంగా వాహనాల తనిఖీ చేపట్టారు. వాహనదారులకు వాహన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించి 16 వాహనాలకు ఫైన్లు వేసి 6 నెంబర్ ప్లేట్ లేని వాహనాలకు జరిమానా విధించినట్లు సీఐ తెలిపారు. అనంతరం అంబటిపల్లి గ్రామములో గ్రామ ప్రజల సమక్షంలో కార్డెన్ చర్చి నిర్వహించి ఈ సందర్భంగా సీఐ రాజేశ్వరరావు మాట్లాడుతూ గ్రామములోని యువత మత్తు పదార్థాలకు చెడు వ్యసనాలకు బానిస కాకూడదని మంచి మార్గంలో నడవాలని యువత ఒక మంచి పట్టుదలతో బాగా చదివి ఉన్నత శిఖరాలకు ఎదిగి ప్రభుత్వం ఉద్యోగం సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని గ్రామంలో ఎవరైనా కొత్త వ్యక్తులు సంచరించినచో తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని రానున్న పార్లమెంటు ఎలక్షన్ సందర్భంగా ఎలక్షన్ కోడ్ అమలులో ఉన్నందున సోషల్ మీడియాలో ఎవరు వివాదాస్పద పోస్టులు పెట్టకూడదని పెట్టిన వారిపై చట్టతకరమైన చర్యలు ఉంటాయని హెచ్చరించారు .ఈ కార్యక్రమంలో మహదేవపూర్ సిఐ రాజేశ్వరరావు ఎస్ఐ కే ప్రసాద్ సి ఆర్ పి ఎఫ్ సి ఐ భాస్కరన్ సివిల్ సిఆర్పిఎఫ్ టీఎస్ ఎస్పీ సిబ్బంది పాల్గొన్నారు.